## క్లుప్తంగా

### వాహనాల తనిఖీ



కోస్గి: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పట్టణ శివారులో గురువారం తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఎస్టీ టీం కలిసి దుద్యాల్‌గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేపట్టారు. ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున వాహనాలను తనిఖీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా 50వేల కంటే ఎక్కువ మొత్తం డబ్బును తరలిస్తే వాటికి సరైనా పత్రాలను చూయించాలని తహసీల్దార్ తెలిపారు.

### నేటినుంచి దసరా సెలవులు

ఊట్కూరు: దసరా పండగ ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నుంచి ఈ నెల 25 తేదీ వరకు పాఠశాలలకు సెలవులను ఇస్తున్నట్లు గురువారం ఎంఈఓ వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 29 ప్రాథమిక పాఠశాలలు, 11 ప్రాథమికొన్నత పాఠశాలలు, 8 ఉన్నత పాఠశాలలు అలాగే ప్రైవేట్ పాఠశాలలకు సైతం దసరా సెలవులు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

### మండల వ్యవసాయ అధికారిగా రామకృష్ణ



కోస్గి: మండల వ్యవసాయాధికారిగా బి. రామకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శరత్ చంద్ర బదిలీపై నారాయణపేట మండల ఏఓగా బదిలీపై వెళ్లడంతో ఆసీఫాబాద్ జిల్లా నుంచి రెగ్యూలర్ ఏఓగా బి. రామకృష్ణ ఇక్కడికి వచ్చారు. గురువారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు.

### పోలింగ్ బూత్‌ల పరిశీలన



ఊట్కూరు: మండలంలోని పులిమామిడి, ఎడివెల్లి గ్రామాల్లో గురువారం పోలింగ్ బూత్‌లను ఎంపీడీఓ రమేష్‌కుమార్ పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లను విద్యుత్, ర్యాంప్‌లు తదితర మౌళిక వసతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులు, వృద్దులు ఉన్న పోలింగ్ బూత్‌లలో అవసరమైన చోట ర్యాంప్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీనర్సింహారాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



మక్తల్: స్థానిక ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులకు క్రీడాదుస్తులను ప్రిన్సిపాల్ మాధవి, రిటైర్డ్ పీఈటీ గోపాలం గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు. అనంతరం 70మందికి ఉచిత శిక్షణ ఇవ్వడంపై పీఈటీ గోపాలంను పలువురు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మ, పీఈటీ వేదావతి పాల్గొన్నారు.

### వృథాగా తాగునీరు..



మాగనూర్: మండల పరిధిలోని అమ్మపల్లిలో పలు కాలనీలో తాగునీరు వృథాగా పోతుంది. ఒకవైపు కొన్ని గ్రామాల్లో సరైన తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అమ్మపల్లి గ్రామస్తులు మాత్రం తాగునీటిని వృథాగా వదిలేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి గ్రామంలోని కుళాయిలకు ట్యాప్‌లు ఏర్పాటుచేసి నీటి వృథాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### 'చిట్టెం విజయాన్ని ఎవరూ ఆపలేరు'

మరికల్: మక్తల్ నియోజకవర్గం నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ప్రతాప్‌రెడ్డి, మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మక్తల్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన చిట్టెం గెలుపును మాత్రం అడ్డుకోలేరని దీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



నారాయణపేట మండలం లక్ష్మీపూర్‌లో బతుకమ్మలతో చిన్నారులు

నారాయణపేట రూరల్ : మండల కేంద్రంలోని లక్ష్మీపూర్, జాజాపూర్, సింగార, బసిరెడ్డిపల్లి, బోయిన్‌పల్లి, కోటకొండ, కొల్లంపల్లి, బండగొండ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొలాటాలు, దాండియా ఆటలతో బతుకమ్మ పాటలతో చిన్నారులతో కలిసి ఉపాధ్యాయులు ఆడిపాడారు. అనంతరం శివారులోని చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్స్, టీచర్స్, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

కోస్గి: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పూలతో అందగా బతుకమ్మలు పేర్చి సంబరాలు చేసుకున్నారు. అనంతసం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణయ్య గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మను తయారుచేసి పాటలు పాడి ఆకట్టుకున్నారు. అనంతరం చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ: మండల పరిధిలోని ఖాన్‌దొడ్డి ప్రాథమిక పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలతో ఆటపాటలతో అలరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సర్పంచ్ జయలక్ష్మీతిప్పయ్య మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. పాఠశాల చైర్మన్ మల్లికార్జున్, ఉపాధ్యాయులు శేఖర్, వెంకటేష్, మహిళసంఘాల సభ్యులు, అంగన్‌వాడీలు, పంచాయతీ సిబ్బంది, స్థానిక మహిళలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరికల్: దసరా ఉత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు గురువారం ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు బతుకమ్మలతో ఊరేగింపుగా వచ్చి ఇందిరాగాంధీ చౌరస్తాలో కాళికాదేవి అమ్మవారి నృత్యాలు చేస్తూ అలరించారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.

ఊట్కూరు: మండలంలోని పెద్దజట్రం ప్రాథమికొన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మను తయారుచేసి పాటలు పాడి ఆకట్టుకున్నారు. అనంతరం గ్రామశివారులోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమలో హెచ్ఎం ధనుంజయ, సర్పంచ్ కతలప్ప, మాజీ సర్పంచ్ చిన్నసాయిలుగౌడ్, ఉపాధ్యాయులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ హన్మంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ జేష్, పీఈటీ గిట్టయ్య, సద్దాంహుస్సేన్, ఉపాధ్యాయులు రాజు, శివ, సరిత, శశికళ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల కేంద్రంలోని మార్గదర్శి విద్యాలయంలో ముందస్తుగా బతుకమ్మనుం గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అలరించారు. కరస్పాండెంట్ నర్సింహులు, మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు జి. ప్రహ్లాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు వనిత, వెంకటయ్య, నర్మద, రేణుక, ఆకాష్‌గౌడ్, రమేష్‌గౌడ్, మహేష్, నాగవేణి పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని రెనివట్ల ఉన్నతపాఠశాలలో గురువారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తీరొక్క పూలతో విద్యార్థులు బతుకమ్మలను అందగా పేర్చి వాటి చూట్టు ఆడిపాడారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఉపాధ్యాయులు విజయశాంతి, రాములు, అనంతయ్య, యశ్వంత్, బాలకృష్ణ, పావని, రాజేష్ పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని మల్‌రెడ్డిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. దసరా సెలవుల ప్రకటించడంతో గురువారం పాఠశాలలో బతకమ్మ పండగను నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మక్తల్‌లో..



మరికల్‌లో



కోస్గిలో..



కృష్ణలో..



మాగనూర్‌లో..



నారాయణపేటలో..



మద్దూర్‌లో..



ఊట్కూర్‌లో..

### బీఆర్ఎస్‌లో చేరిక..



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

ధన్వాడ: మండలంలోని మీనికుంటతండాకు చెందిన 25మంది బీజేపీ కార్యాకర్తలు బీఆర్ఎస్‌లో చేరినట్లు నాయకులు అంజియాదవ్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నారని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, యువజన సంఘం అధ్యక్షుడు సునిల్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, మల్లప్ప, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

మరికల్: తన తండ్రితో హజ్‌యాత్రకు వెళ్తున్న ఇద్దరు రెయిన్‌బో పాఠశాల చిన్నారి విద్యార్థులను గురువారం పాఠశాల యాజమాన్యం సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాడెంట్ షఫీయొద్దీన్ మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి హజ్‌కు వెళ్తున్న ఇద్దరు చిన్నారి విద్యార్థుల యాత్ర ఘనంగా జరగాలని ఆకాక్షించారు.

### పత్తికొనుగోలు కేంద్రాలఏర్పాటు ఏదీ?

నర్వ: అసలే వర్షాభావ పరిస్థితులతో పత్తిపంటకు తీవ్ర నష్టం వాటిల్లిందంటే.. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోతున్నారు. మండలంలోని అనాధికారిక కొనుగోలు కేంద్రాలతో రైతులు తీవ్ర నష్టపోతున్నట్లు వారు వాపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు సరైన ధరలేక పోవడం దళారుల మోసపూరిత తూకాలతోపాటు కమిషన్‌లు ఇచ్చుకోలేక నష్టపోతున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం పత్తికి సరైన గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

# ఎమ్మెల్యేపై చర్య తీసుకోవాలి



ఆర్డీవో కార్యాలయ ఏఓకు ఫిర్యాదు చేస్తున్న బీఎస్పీ, కాంగ్రెస్ నాయకులు

నారాయణపేట రూరల్: ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని ఎన్నికల అధికారికి, ఈసీకి ఫిర్యాదు చేశామని, ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని జిల్లా బీజేపీ లీగల్‌సెల్ కన్వీనర్ నందునామాజీ, న్యాయవాది నర్సింహులు డిమాండ్ చేశారు. ఎన్నికలకోడ్ ఉల్లంఘించిన ఈ నెల 11న దామరగిద్ద మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారని, నారాయణపేట మండ లం అప్పిరెడ్డిపల్లికి చెందిన బసిరెడ్డి కుతురుకి సీఎం సహాయనిధి రూ. 2 లక్షలు ఎల్ఓసీ అందజేసి ప్రజలను ప్రలోభపెడుతున్నారని పత్రిక క్లిప్పింగ్‌లను జతచేసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎన్ని కల్లో అందరికీ సమానంగా కోడ్ అమలు చేయాలన్నారు.

**ఎమ్మెల్యే పై ఫిర్యాదు..**

ఎన్నికలకోడ్ ఉల్లంఘించి పార్టీ జెండావిష్కరణలు చేసిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలని మరికల్‌కు చెందిన బీఎస్పీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పులవురు నాయకులు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ తిరుపతయ్యకు ఫిర్యాదు చేశారు. అనంతరం బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా నిబంధనలకు విరుద్దంగా ఎమ్మెల్యే కార్యక్రమాలు చేస్తుంటే అధికారులు మౌనం వెనుక అంతర్యమేమిటని ప్రశ్నించారు. తక్షణమే ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మరికల్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ హరీష్, ఎస్సీసెల్ ప్రెసిడెంట్ చెన్నయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి జంగిడి ఆంజనేయులు, రమేష్, బీజేవైఎం ప్రెసిడెంట్ నరేష్‌గౌడ్, జానకిరాములు తదితరులు ఉన్నారు.

# 'మక్తల్ టికెట్ శ్రీహరికి కేటాయించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మక్తల్: మక్తల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నుంచి డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరికి కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో 30 ఏళ్ల నుంచి కార్యకర్తగా పని చేస్తున్నారన్నారు. మక్తల్ నుంచి జెడ్పీటీసీగా గెలుపొందారని, మక్తల్ సర్పంచ్‌గా, ఉమ్మడి జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారని, ప్రస్తుతం డీసీసీ అధ్యక్షుడిగా కొనసాతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెప్ పార్టీ మక్తల్ నుంచి వాకిటి శ్రీహరికి టికెట్ ఇవ్వకుంటే పార్టీ కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోతుందన్నారు. వాకిటి శ్రీహరికి టికెట్ ఇస్తే గెలుపు పనిచేస్తామని.. లేకుంటే స్వతంత్ర అభ్యర్థిగానైనా బరిలో నిల్చుంటారన్నారు. నాయకులు బోయ రవి, నారాయణ, రవికుమార్, గణేష్‌కుమార్, వెంకటేష్, మందుల నరేందర్, బోయ వెంకటేష్, చెన్నయ్యసాగర్, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్, ఫయాజ్, ఓబులేష్, రవి, బహదూర్, పెద్దింటి మల్లేష్, నాగేందర్, కిష్టప్పగౌడ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాతకు పట్టం కడదాం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

దామరగిద్ద: నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా కృషిచేస్తున్న అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి పట్టం కడదామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆశన్న, మాజీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, యూత్‌కమిటీ మండల ప్రధాన కార్యదర్శి బస్వరాజ్ అన్నారు. గురువారం పిడెంపల్లి, ఉల్లిగుండం గ్రామాల్లో యూత్‌కమిటీ అధ్యక్షుడు బస్వరాజ్ ఆధ్వర్యంలో గడిమున్కన్‌పల్లి, లోకూర్తి గ్రామాల్లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ ఎంపీటీసీలు, నాయకులు తిరుపతి, అశోక్, కృష్ణారెడ్డి, నర్సింహులు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి



గ్రామస్తులతో ముచ్చటిస్తున్న వర్కటం జగన్నాథ్‌రెడ్డి

మాగనూర్: మండల పరిధిలోని తళంకేరిలో సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తామని వీజేఆర్ ఫౌండేషన్ వర్కటం జగన్నాథ్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి పల్లెపల్లెకు కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని పురవీధుల గుండా తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రధానంగా సాగునీటికోసం గతంలో సొంత ఖర్చులతో కాల్వ పూడికతీత, పంటనష్టపోయిన చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా సాయం అందజేశారు. వర్కటం జగన్నాథ్‌రెడ్డి ప్రస్తుతం కూడా గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తామని తెలిపారు.

### బాల్యవివాహాలను నిర్మూలించాలి



అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

ఆత్మకూర్: బాల్య వివాహాల వల్ల ఎన్నో రకాల అనర్థాలు జరుగుతాయని, బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆత్మకూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయవాదులు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ రహిత దేశం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహాలు ఒకక్లిష్టమైన సమస్యఅని తాము బాధ్యత వహించబోమని, ప్రోత్సహించమని, నిరోధించడానికి కృషి చేస్తామని, బాల్యం సురక్షితంగా, స్వేచ్ఛగా జీవించేందుకు తోడ్పడతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కొండాపురం బాలరాజు, మున్సిపల్ వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు దివాన్జీ అశోక్‌కుమార్, జీకే రాములు, ముక్తేశ్వర్, శంకర్‌లింగం, కోర్టుసిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# నిజాయితీ చాటుకున్న కండక్టర్



సెల్‌ఫోన్‌ను బాధితుడికి అందిస్తున్న డీఎం

నారాయణపేట రూరల్ : ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తు పొరపాటున మర్చిపోయిన సెల్‌ఫోన్‌ను భద్రంగా ప్రయాణికుడికి అందించి కండక్టర్ నిజాయితీ చాటుకున్నాడు. స్థానిక డిపోకు చెందిన బస్సులో గురువారం హైదరాబాద్‌లో ఎక్కిన ఓ ప్రయాణికుడు మహబూబ్‌నగర్‌లో హడావిడిగా దిగిపోయాడు. ఆయన సీట్లో మర్చిపోయిన సెల్‌ఫోన్‌ను భద్రంగా తీసుకొచ్చి డిపోలో అందజేశారు. సదరు ప్రయాణికుడు వివరాలు తెలుసుకుని డిపోకు కాల్ చేయగా గురువారం డీఎం లక్ష్మీసుధ చేతుల మీదుగా అందించారు. ఈ మేరకు కండక్టర్ జాఫర్ఖాన్‌ను అభినందించారు.

**పండగ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

వంద రోజులకు సరిపడ బంఫర్ ఆఫర్‌ను ఆర్టీసీ ప్రకటించిందని డీఎం లక్ష్మీసుధ ఒక ప్రకటనలో తెలిపారు. దసరా, దీపావళి, క్రిస్‌మస్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని నిర్ణయించిన తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే లక్కిడిప్ ద్వారా ప్రయాణికులను గుర్తించి రూ.లక్ష విలువ చేసే బహుమతులు అందిస్తామన్నారు. ఈ నెల 21 నుంచి 23 వరకు, తిరిగి 28 నుంచి 30 తేదీల్లో ప్రయాణించిన టికెట్లను అన్ని బస్టాండ్‌లలో ఏర్పాటు చేసిన డ్రా బక్స్‌లో పేరు, సెల్ నెంబర్ రాసి వేయాలన్నారు. ఈ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మహబూబాబాద్‌కు తరలిన పీవైఎల్ నాయకులు



మహబూబాబాద్‌కు వెళ్తున్న పీవైఎల్ నాయకులు

నారాయణపేట రూరల్: పీవైఎల్ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర మహాసభలకు జిల్లా నుంచి పలువురు ఆ సంఘం నాయకులు గురువారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామన్నారు. సలీం,ప్రతాప్, అంజి, రాము, కాశీ, సాయి, నర్సింహా, రాజు, అజయ్, శ్రీను, రవి పాల్గొన్నారు.

# తాగు నీటి కష్టాలు



ట్యాంకర్ ద్వారా నీటిని పట్టుకుంటున్న మహిళలు

మద్దూరు: మండలంలోని పల్లెర్ల, నందిపాడ్, లక్కయిపల్లి, మోతులకుంట, చంద్ర్యనాయక్‌తాండా, మెడికుంటతాండా, చింతల్‌గట్టు తండాలకు గతనాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడంతో లేదు. దీంతో ఈ గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. మద్దూరు, కోస్గి మండలాలకు తాగునీటి అందిచే కుసుమహ్మద్‌పల్లి వద్ద మిషన్‌భగీరథ డబ్ల్యూటీపీ వద్ద నీటి సరఫరా చేసే మోటార్లు కలిపోవడంతో నీటిసరఫరా నిలిచిపోయింది. గురువారం మరమ్మతులు చేసి నీటిసరఫరా చేశారు. గత నాలుగు రోజుల నుంచి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని సర్పంచ్ శిరిష పేర్కొన్నారు.

# రహదారులు మారవు.. అవస్థలు తీరవు



ఎల్లంపల్లి సమీపంలో కంకరతేలిన రహదారి గద్వాల్, మక్తల్ రహదారి

నర్వ: మండలంలోని ప్రధాన రహదారి మక్తల్, గద్వాల్ రహదారి పనులు నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బీటీ రహదారి పూర్తిగా దెబ్బతినడంతో రహదారిని కొత్తగా బీటీ వేసేందుకు కాంట్రాక్టర్ తవ్వి వేయడంతో పాటు పనులు ఆదిలోనే నిలిపి వేశారు. దీంతో కొన్నినెలలుగా పనులు చేపట్టకపోవడంతో ఈ రహదారి గుండా ప్రయాణించే ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొండదొడ్డి నుంచి మిట్టనందిమల్ల వరకు చేపట్టిన పనులను అర్ధాంతరంగా నిలిపివేయడంతో కంకరతేలిన దారిపై నిత్యం గద్వాల్, మక్తల్‌కు వెళ్లే వందలాది మంది ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వెంటనే ఈ రహదారి పనులు పూర్తి చేసి బీటీ వేయాలని వారు ప్రయాణికులు కోరుతున్నారు.